# రిపోర్టర్లు కావలెను

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

## ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

## ప్రజా టెలివిజన్

తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్రైబ్



Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 346 | హైదరాబాద్ | గురువారం 28 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట: కేటీఆర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు, పాఠశాలల్లో నెలకొన్న దుస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు పరిశీలించనున్నారని తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని.. ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ముఖ్యమంత్రివిద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేదని.. ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని విమర్శించారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని అన్నారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీ వేస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేశామని చెప్పారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ అధ్యయన కమిటీ బీఆర్ఎస్ పార్టీకి నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. ఈ నివేదిక అంశాలను శాసనసభలో లేవనెత్తుతామని స్పష్టం చేశారు.

## హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం ఫిక్స్

2లో

# నిగ్గు తేల్చాల్సిందే..



### అదానీ ముడుపులపై దద్దరిల్లిన పార్లమెంట్..

### పట్టుబట్టిన ప్రతిపక్షాలు

### వాయిదాల పర్వంలో ఉభయ సభలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
అదానీ ముడుపుల వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సిందేనంటూ ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో ఒక్కసారిగా పార్లమెంట్ దద్దరిల్లింది. ఇటు లోక్‌సభ, అటు రాజ్యసభ వాయిదాల పర్వం కొనసాగింది. చివరికి ఈ రెండు సభలూ గురువారానికి వాయిదా పడ్డాయి. అదానీ లంచావతారం, సంభాల్ హింసపై చర్చించాలని, అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని ప్రతిపక్షాలు కోరాయి. అందుకు ప్రభుత్వం సమ్మతించకపోవడంతో పార్లమెంట్ అట్టుడికింది. ఈ అంశాలపై చర్చించాలని పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్ష పార్టీలు వాయిదా తీర్మానం ఇచ్చాయి. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో చైర్మెన్ జగదీప్ ధన్కర్ తిరస్కరించారు. ముందుగా బుధవారం ప్రారంభమైన లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. నిమిషాల వ్యవధిలోనే గురువారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారంపై ప్రతిపక్షాలు చర్చకు పట్టుపట్టాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలో ప్రతిపక్ష

- మిగతా 2వ పేజీలో

## మోడీని కలిసిన బీజేపీ నేతలు



రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీలో కలిశారు. అందరినీ ఆయన ప్రేమతో ఆప్యాయంగా పలకరించారు. అందరూ బాగున్నారా అంటూ వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో నేతలు కలసి మెలసి పని చేయాలని ఆయన సూచించారు. మోడీని కలిసిన వారిలో విశ్వేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, డీకే అరుణ, రాజా సింగ్, ఈటల రాజేందర్, వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.- (ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

## అధికారులు నిద్రపోతున్నారా..?

### మాగనూర్ పాఠశాల ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం..!



2లో

## ఏపీ సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు రిమాండ్



(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)
నరసాపురం మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును కస్టడీలో నిర్బంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీ సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు గుంటూరు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. అనంతరం ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. నిన్న ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన విజయ్‌పాల్‌ను పోలీసులు సుదీర్ఘంగా విచారించి రాత్రి అరెస్టు చేశారు. బుధవారం ఆరోగ్య పరీక్షల అనంతరం గుంటూరు కోర్టుకు తరలించగా కోర్టు రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా పోలీసులు ఆయనపై 11 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టు ముందుంచారు. ఆయనను రెండువారాల రిమాండ్‌కు ఇవ్వాలని కోరారు. వాస్తవాలు రాబట్టేందుకు విజయ్‌పాల్‌ను కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. రఘురామను చిత్రహింసల కేసులో విజయ్‌పాల్ పాత్ర కీలకమని వెల్లడించారు. చిత్రహింసల వెనుక ఉన్న సూత్రధారులను కనుగొనాల్సి ఉన్నందున ఇంటరాగేషన్‌కు అనుమతి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరారు.

## నేటి నుంచి రైతుల పండుగ





### మూడు రోజులు విజయోత్సవాలు

### మహబూబ్‌నగర్‌లో నిర్వహణ

### ఏడాదిలో రైతుల సంక్షేమానికి సర్కారు చేసిన ఖర్చు రూ.55 వేల కోట్లు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంగా ప్రజాప్రభుత్వం గురువారం నుంచి మూడు రోజుల పాటు రైతు పండుగను నిర్వహిస్తున్నది. అన్ని జిల్లాల రైతులు ఈ వేడుకల్లో పాలుపంచుకునేందుకు వ్యవసాయ, దాని అనుబంధశాఖలతో కలిసి భారీ ఏర్పాట్లు చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి విధానాలు, వివిధ పంట ఉత్పత్తులపై అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో


- మిగతా 2వ పేజీలో

## రెచ్చిపోతున్న తీవ్రవాద శక్తులతో అరాచకం దిశగా బంగ్లాదేశ్



3

## టెస్టు బౌలర్లలో బుమ్రాకు టాప్ ర్యాంక్..



3

## వైష్ణోదేవి రోప్‌వే ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆందోళన.. ఇద్దరు అరెస్టు





## నేటి నుంచి రైతుల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

పాటు వివిధ జిల్లాల నుంచి ఆదర్శ రైతులు కూడా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలో రైతు సంక్షేమం కోసం రూ.55,336 కోట్లను ఖర్చు చేసినట్టు ప్రకటించారు. రాష్ట్రంలో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. రూ. 2 లక్షల పంట రుణాలు మాఫీ చేశారు. 22.22 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.17,870 కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని వేములవాడ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ఈ ఏడాది రూ.10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించిచనట్టు ప్రభుత్వం పేర్కొంది. రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.5 వేల చొప్పున మొత్తం 1,57,51,000 ఎకరాలకు రూ.7,625 కోట్ల నిధులను 69,86,519 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. నష్ట పరిహారం అందేలా పంటల బీమా ప్రీమియం రూ. 1,300 కోట్లు చెల్లించారు. ప్రమాదవశాత్తూ రైతు మరణిస్తే రూ.5 లక్షలు బీమా పరిహారం చెల్లించేలా రైతు బీమా పథకం ప్రీమియం రూ. 1,455 కోట్లు చెల్లించారు. ధాన్యం కొనుగోళ్లను కట్టుదిట్టంగా నిర్వహించామని ప్రభుత్వం తెలిపింది. దాదాపు 9 లక్షల మంది రైతుల నుంచి రూ.10,547 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించారు. రైతు నేస్తం పథకం ద్వారా రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి, సలహాలు సూచనలు అందచేస్తున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల్లో క్షేత్రస్థాయి పోస్టుల్ని భర్తీ చేశారు. ఆయిల్ పామ్ రైతులకు టన్నుకు రూ.2 వేలు అదనపు ఆదాయం లభించేలా అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీలో క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. రైతు రుణమాఫీకి రూ.17,869 కోట్లు, రైతు భరోసాకు రూ.7,625 కోట్లు, రైతు బీమాకు రూ.1,455 కోట్లు, పంటల బీమాకు రూ. 1,300 కోట్లు, ఉచిత విద్యుత్ కోసం రూ.10,444 కోట్లు, 2023-24 ధాన్యం కొనుగోళ్ళ కోసం రూ.10,547 కోట్లు, ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు ఇప్పటి వరకు రూ. 5,040 కోట్లు వ్యయం చేశారు. ఈ మొత్తం రూ. 54,280 కోట్లుగా ఉన్నట్టు ప్రకటించారు.



## జనవరి 10 నుంచి వైకుంఠ ద్వార దర్శనం

తిరుమలలో జనవరి 10 నుంచి 19 వరకు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి టీటీడీ ఏర్పాట్లు చేస్తున్నది. బుధవారం ఆయాశాఖల అధికారులతో అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్యచౌదరి సమీక్ష నిర్వహించారు. పది రోజులపాటు జరిగే దర్శనాల్లో సాధారణ భక్తులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వీఐపీలు మినహా.. ఆర్జిత సేవలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్మీ, ఎన్ఆర్ఐ దర్శనాలు రద్దు చేస్తున్నట్టు వెల్లడించారు. జనవరి 10న స్వర్ణరథం ఊరేగింపు, 11న చక్రస్నానం నిర్వహించనున్నట్టు తెలిపారు.

## తప్పుడు కేసులు పెడితే మీకే ఇబ్బంది.. అధికారులకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వార్నింగ్



పోక్సో చట్టం కింద తనపై కేసు నమోదు చేయడంపై వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పందించారు. తనపై 11 సెక్షన్ల కింద తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. తన బిడ్డకు అన్యాయం జరిగిందని ఓ తండ్రి కోరితే వెళ్లానని చెప్పారు. సరైన వైద్యం అందించాలని తిరుపతి వైద్యులను కోరానని తెలిపారు. అంతేతప్ప ఈ ఘటనపై తాను ఎక్కడా మాట్లాడలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ తనపై పోక్సో సహా 11 సెక్షన్ల కింద కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని తెలిపారు. కేసులకు భయపడి పారిపోనని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి కేసులు అనేకం ఎదుర్కొన్నానని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు తనపై 88 కేసులు పెట్టి ఏం చేశారని అన్నారు. తన ఫోన్ స్విచ్చాఫ్ చేయనని.. ఎక్కడికీ పారినని తెలిపారు. ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేయనని వెల్లడించారు. తనను జైలుకు పంపాలని అనుకుంటే సిద్ధంగా ఉన్నానని అన్నారు. జైల్లో ఉండే తన పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బాధితురాలిని ఇబ్బంది పెట్టి రాద్ధాంతం చేసిన పోలీసులపై పోక్సో కేసు పెట్టాలని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎవరో కళ్లలో ఆనందం చూడటం కోసం తప్పులు కేసులు పెడితే తర్వాత అధికారులకే ఇబ్బంది అని సూచించారు. తనను ఇబ్బంది పెట్టిన పోలీసులను కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు. బిడ్డ ఆపదలో ఉందని ఓ తండ్రి ఫోన్ చేస్తే.. వెంటనే స్పందించి, బాధితురాలికి మెరుగైన వైద్యం అందించానని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. బాధిత బిడ్డ కుటుంబాన్ని కూటమి నేతలు పరామర్శించారా అని ప్రశ్నించారు. తనపై కేసులు పెడితే కార్యకర్తలు భయభ్రాంతులకు గురవుతారని అనుకుంటున్నారేమో.. అలాంటివి ఏమీ జరగవని స్పష్టం చేశారు.

# అధికారులు నిద్రపోతున్నారా..?

(మొదటి పేజీ తరువాయి)



నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

# నిగ్గు తేల్చాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

పార్టీల నేతలు నినాదాలు చేశారు. దీంతో సభను 11.30 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను చైర్మెన్ ధన్కర్ గురువారానికి వాయిదా వేశారు.

**సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలి సంభాల్ హింసపై ఎస్పీ ఎంపీలు**

ఉత్తరప్రదేశ్ సంభాల్ పట్టణంలో హింసకు దారితీసిన సంఘటనలపై ఏదైనా విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిర్వహించాలి. "సంభాల్‌లో జరిగిన సంఘటనపై చర్చ జరగాలని మేము కోరుకుంటున్నాం. దీనికి సంబంధించి మన ఎంపీలు స్పీకర్‌కి నోటీసులు ఇచ్చారు. పోలీసుల అమానవీయ ప్రవర్తన, ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చర్యల గురించి మేం సభా వేదికపై మాట్లాడాలనుకుంటున్నాం".

**ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్**

**అదానీ జైల్లో ఉండాలి కేంద్రమే రక్షిస్తున్నది**

వేల కోట్ల రూపాయల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ జైల్లో ఉండాలి. చిన్న, చిన్న ఆరోపణలపై వందలాది మందిని అరెస్టు చేశారు. అలాంటప్పుడు వేల కోట్ల రూపాయల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీనీ ఎందుకు అరెస్టు చేయటం లేదు."అదానీ ఆరోపణలను అంగీకరిస్తారని మీరు అనుకు ంటున్నారా? ఆయన ఆరోపణలను తిరస్కరించ బోతున్నాడని మీరు అనుకుంటున్నారు. అసలు విషయం ఏమిటంటే, ఆయనను ఇప్పటికే అరెస్టు చేయవలసి ఉంది. ఆ పెద్దమనిషి (గౌతమ్ అదానీ)పై అమెరికాలో వేల కోట్ల అభియోగాలు మోపారు. ఆయన జైలులో ఉండాలి. ఆయనని కేంద్రం రక్షించడం దారుణం".

## అనకాపల్లి పరవాడ ఫార్మాసిటీలో గ్యాస్‌లీక్.. ఒకరు మృతి.. మరో 9 మందికి అస్వస్థత

ఏపీలోని అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో గ్యాస్‌లీకై ఒకరు మరణించగా మరో 9 మంది తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ఠాగూర్ లేబొరేటరీస్‌లో విషవాయువులు లీకై అందులో పనిచేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురి కాగా చికిత్సపొందుతూ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన అమిత్(23) అనే కార్మికుడు మృతి చెందాడు. అస్వస్థతకు గురైన కార్మికులను గాజువాకలోని పవన్‌సాయి ఆసుపత్రికి తరలించారు. ఘటనా విషయం తెలుసుకున్న ఏపీ సీఎం చంద్రబాబు స్పందించి బాధితులకు అండగా ఉండాలని జిల్లా మంత్రులను ఆదేశించారు. పరిశ్రమల యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినా నిర్లక్ష్యంపై హోం మంత్రి వంగలపూడి ఆగ్రహం వ్యక్తం చేశారు. రియాక్టర్ కమ్ రిసీవర్ ట్యాంక్ నుంచి లిక్విడ్ హెచ్‌సీఎల్ లీకైందని కలెక్టర్ తెలిపారు. తొమ్మిది మంది కార్మికులకు శ్వాస, దగ్గు సమస్యలు వచ్చాయని తెలిపారు.

# రిజర్వేషన్ల కోసం మతం మారడం రాజ్యాంగాన్ని మోసగించడమే

**ఇది రిజర్వేషన్ల లక్ష్యాన్ని ఓడించడమే అవుతుంది సుప్రీంకోర్టు కీలక తీర్పు**

నిజమైన విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందేందుకు మతం మారడం రాజ్యాంగాన్ని మోసగించడమేనని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఇది రిజర్వేషన్ల విధానానికే విరుద్ధమని, రిజర్వేషన్ల లక్ష్యాన్ని ఓడించడమేనని స్పష్టం చేసింది. సెల్వరాణి అనే మహిళ హిందూ తండ్రి, క్రైస్తవ తల్లికి జన్మించింది. పుట్టిన కొన్నిరోజులకే బాప్టిజం తీసుకొని, క్రైస్తవాన్ని ఆచరిస్తున్నది. పుదుచ్చెరిలో అప్పర్ డివిజన్ క్లర్క్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసేందుకు తన తండ్రి కులమైన వెల్లువన్‌గా తనకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ చేయించాలని ఆమె మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. ఆమె వినతిని హైకోర్టు జనవరి 24న తిరస్కరించింది. దీంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ పంకజ్ మితల్, జస్టిస్ ఆర్ మహదేవన్.. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ఇచ్చిన 21 పేజీల తీర్పులో సుప్రీంకోర్టు కీలక విషయాలను పేర్కొన్నది. 'మతంపై నిజమైన విశ్వాసం లేకుండా, కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందేందుకు మతం మారడాన్ని అనుమతించలేం. ఇలాంటి నిగూఢ ఉద్దేశాలు కలిగిన వ్యక్తులకు రిజర్వేషన్ల ప్రయోజనాలు అందడం అంటే రిజర్వేషన్ల విధాన లక్ష్యాన్ని ఓడించడమే అవుతుంది.' అని ధర్మాసనం పేర్కొన్నది. ఉద్యోగం కోసమే పిటిషనరు హిందువుగా చెప్పుకొని ఎస్సీ సర్టిఫికెట్ అడుగుతున్నారని, బాప్టిజం తీసుకున్న తర్వాత ఆమె హిందువుగా గుర్తింపును పొందలేరని కోర్టు స్పష్టం చేసింది. ఆమె ఇప్పటికీ క్రైస్తవాన్ని ఆచరిస్తున్నారనే విషయం చర్చి అటెండెన్స్ ద్వారా స్పష్టమవుతున్నదని, కాబట్టి హిందువుగా ఆమె చేస్తున్న వాదనను సమర్థించలేమని పేర్కొన్నది. క్రైస్తవంలోకి మారే వారు తమ కుల గుర్తింపును కోల్పోతారని, ఒకవేళ వారు ఎస్సీ ప్రయోజనాలు పొందాలనుకుంటే మళ్లీ మతం మారినట్టు కచ్చితమైన ఆధారం ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ కేసులో పిటిషనర్ ఏ కార్యక్రమంలో లేదా ఆర్యసమాజ్ ద్వారా మళ్లీ హిందూ మతాన్ని స్వీకరించలేదని, ఆమె ఇప్పటికీ క్రైస్తవాన్ని పాటిస్తున్నట్టు ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నది. ఈ పిటిషన్‌ను కొట్టేసింది.

## తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా లక్షకుంకుమార్చన



పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా జరిగింది. అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు లాంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం సంప్రదాయం. ఆలయంలోని శ్రీకృష్ణ ముఖ మండపంలో పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. అర్చకులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు.

# ఆర్జీవీ తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కున్నారేమో.. జనసేన నేత సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కున్నారని జనసేన తిరుపతి ఇన్‌చార్జి కిరణ్ రాయల్ ఆరోపించారు. ఆర్జీవీకి దమ్ము ధైర్యం ఉంటే పోలీసులకు లొంగి పోవాలని సవాలు విసిరారు. పోలీసుల సెక్షన్లు తనకు వర్తించవని ఆర్జీవీ అంటున్నారని కిరణ్ రాయల్ మండిపడ్డారు. ఐపీసీ, బీఎన్ఎస్ చట్టాలు కాకుండా ఆర్జీవీకి వైసీపీ సెక్షన్లు కావాలేమో అని విమర్శించారు. ఇష్టమొచ్చినట్లు బతుకుతానంటే చట్టం ఒప్పుకోదని స్పష్టం చేశారు. కూటమి నేతలకు భయపడి తాడేపల్లి డెన్‌లో ఉన్నారేమో అని అనుమానం వ్యక్తం చేశారు. కూటమి సర్కార్ నుంచి ఆర్జీవీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. వ్యూహం సినిమా ప్రమోషన్ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై ఆర్జీవీ అసభ్యకరమైన పోస్టులు పెట్టారు. వీటిపై తాజాగా ఆర్జీవీపై ఒంగోలు,



విశాఖ, గుంటూరు జిల్లాల్లో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు రామ్‌గోపాల్ వర్మ ఆచూకీ కోసం గాలిస్తుండటంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే ఆయన సోషల్‌మీడియాలో ఒక వీడియోను రిలీజ్ చేశారు. తాను కేసులకు భయపడుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని స్పష్టం చేశారు. గత ఏడాది చేసిన ట్వీట్‌ల కారణంగా మనోభావాలు దెబ్బతిన్నాయని కేసులు పెట్టడం విచిత్రంగా ఉందని రామ్‌గోపాల్ వర్మ అన్నారు. తాను ఎవరిపై పోస్టులు చేశారో వారికి కాకుండా వేరే వారి మనోభావాలు దెబ్బతింటే ఈ కేసులు, సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించారు. పోలీసుల్ని రాజకీయ అస్త్రాలుగా మార్చుకున్నారని ఆరోపించారు. మర్డర్ కేసుల్ని ఏళ్ల తరబడి పట్టించుకోరు.. కానీ ఇటువంటి కేసులకు ఎందుకంత ఎమర్జెన్సీ వచ్చిందని ప్రశ్నించారు. తాను పరారీలోలో లేనని.. మూవీ షూటింగ్‌లో బిజీగా ఉన్నానని తెలిపారు.

# బీజేపీకే మహారాష్ట్ర సీఎం పీఠం.. షిండే, అజిత్ పవార్‌కు డిప్యూటీలు!



మహారాష్ట్ర సీఎం పదవిపై ఉత్కంఠ వీడినట్లే కనిపిస్తోంది. శివసేన నేత ఏక్‌నాథ్ షిండే వెనక్కి తగ్గడంతో ముఖ్యమంత్రి పదవి బీజేపీకే దక్కడం ఖాయమని అనిపిస్తోంది. ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని షిండే చెప్పిన వ్యాఖ్యలతో ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నట్లు తెలుస్తోంది. అయితే రేపు ఢిల్లీలో జరగబోయే మహాయుతి నేతల కీలక సమావేశంలో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములాను మహారాష్ట్రలో వర్కవుట్ చేయనున్నారు. ఇందులో బీజేపీ నేతకు ముఖ్యమంత్రి పదవి దాదాపు ఖాయమైనట్లే తెలుస్తోంది. ఇక మహాయుతి కూటమిలోని ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలకు రెండు డిప్యూటీ సీఎం పదవులు దక్కనున్నాయి. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ స్థానాలకు గానూ బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 233 సీట్లతో భారీ విజయం సొంతం చేసుకుంది. 132 సీట్లతో బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది. దీంతో తమకే ముఖ్యమంత్రి పదవి కావాలని బీజేపీ నేతలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో అజిత్ పవార్ బీజేపీకి మద్దతు తెలిపారు. కానీ షిండే మాత్రం క్లారిటీ ఇవ్వకపోవడంతో మహారాష్ట్ర సీఎం పీఠంపై ఎవరు కూర్చుంటారనే ఉత్కంఠ నెలకొంది. కానీ ఇవాళ థానేలో షిండే మాట్లాడిన దాని ప్రకారం ఆయన వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. తనకు ఎలాంటి అసంతృప్తి లేదని ఏక్‌నాథ్ షిండే తెలిపారు. ముఖ్యమంత్రి పదవిపై నిర్ణయం ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. బుధవారం థానేలో ఆయన నివాసంలో షిండే మీడియాతో మాట్లాడుతూ.. వాళ్ల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. తన దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్ అని చెప్పారు. అందుకే తాను సీఎంగా ఏనాడూ ప్రవర్తించలేదని.. ఒక సామాన్యుడిలాగే ప్రజల్లో తిరిగానని తెలిపారు. తాను సామన్య రైతు కుటుంబం నుంచి వచ్చానని, పేదల కష్టాలు, బాధలన్నీ తెలుసునని అన్నారు. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు చూశానని పేర్కొన్నారు. బాల్ థాక్రే ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. మహారాష్ట్ర అభివృద్ధే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి విఫలం.. మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి : సంజయ్ రౌత్



మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి కూటమి విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ మెజారిటీ వచ్చింది. నవంబర్ 26వ తేదీతో శాసనసభ పదవీకాలం కూడా ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిని కూడా నిర్ణయించలేదు. మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అనే పరిస్థితి వచ్చినప్పుడు 26వ తేదీలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్రపతి పాలన విధించాలి' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించాయి.

## రెచ్చిపోతున్న తీవ్రవాద శక్తులతో అరాచకం దిశగా బంగ్లాదేశ్



న్యూఢిల్లీ: భారత వ్యతిరేక వాదనను పెంచడం, తీవ్రవాద శక్తులను ప్రోత్సహిస్తుండటం వంటివి బంగ్లాదేశ్ ను పూర్తి అరాచకంగా మారుస్తున్నాయని ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్ అన్నారు. మహమ్మద్ యూనస్ నాయకత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం చర్యలతో ప్రజాస్వామ్యం అరాచకవాదుల పాలనగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. హసీనా కేబినెట్‌లో మంత్రిగా పనిచేసి ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న ఆయన పీటీఐ వార్తా సంస్థకు టెలిఫోన్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభు అరెస్టు, అనంతరం చోటుచేసుకున్న ఆందోళనకర పరిణామాలపై ఆయన మాట్లాడారు. షేక్ హసీనాను గద్దెదింపిన తర్వాత బంగ్లాదేశ్ జమాతే ఇస్లామి సహా తీవ్రవాద సంస్థలు మళ్లీ చురుకుగా పనిచేస్తున్నాయని, హిందూ ఆలయాలు, ఆరాధనా స్థలాలపై దాడులు చేయడం నిత్యకృత్యంగా మారుతున్నాయని మహమూద్ చెప్పారు. ఈ దాడులతో మైనారిటీ వ్యతిరేక భావజాలం చాలా స్పష్టంగా కనిపిస్తోందని తప్పుపట్టారు. బంగ్లాదేశ్‌లో తీవ్రవాద సంస్థలు రెచ్చిపోవడం వెనుక విదేశీ శక్తుల జోక్యం కనిపోతోందన్నారు. ఢాకాలోని పాక్ రాయబార కార్యాలయం ముందు చోటుచేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే తీవ్రవాద సంస్థలతో పాక్ సన్నిహితంగా మెలుగుతోందని అనిపిస్తోందన్నారు. అమెరికాలో కొత్తగా అధికార పగ్గాలు చేపడుతున్న ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ బంగ్లాదేశ్‌లో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగేందుకు సాధ్యమైనంత త్వరగా చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌తోనే శాంతి, భద్రత సాధ్యమని చెప్పారు.

## లాటరీలో బ్రిటన్ వ్యక్తికి రూ.1800 కోట్లు

బ్రిటన్‌కు చెందిన ఓ వ్యక్తి జాక్‌పాట్ కొట్టాడు. అతడు కొన్న లాటరీకి సుమారు రూ. 1800 కోట్ల(177 మిలియన్ పౌండ్లు) ప్రైజ్‌మనీ తగలడంతో అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. మంగళవారం బ్రిటన్‌లోని నేషనల్ లాటరీని నిర్వాహకులు డ్రా తీశారు. 07, 11, 25, 31, 40 నంబరు గల టికెట్‌కు లాటరీ దక్కినట్లు ప్రకటించారు. ఇది బ్రిటన్‌లో మూడో అతిపెద్ద లాటరీ ప్రైజ్‌మనీ అని అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే లాటరీ గెలుచుకున్న వ్యక్తి వివరాలను మాత్రం బయటపెట్టలేదు. కాగా, బ్రిటన్‌లో అతిపెద్ద నేషనల్ లాటరీ బహుమతిని 2022 మే 10న గ్లౌసెస్టర్‌కు చెందిన జో, జెస్ త్వైట్‌లు గెలుచుకున్నారు.




## వైష్ణోదేవి రోప్‌వే ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆందోళన.. ఇద్దరు అరెస్టు, 8 మందిపై ఎఫ్ఐఆర్

కాట్రా: జమ్మూకశ్మీర్‌లోని కాట్రా బేస్ క్యాంప్ వద్ద రోప్‌వే ప్రాజెక్టు ను చేపట్టాలని నిర్ణయించారు. ట్రెక్కింగ్ రూట్‌లో ఆ రోప్‌వే నిర్మించాలనుకున్నారు. కానీ రియాజీ జిల్లాకు చెందిన కార్మికులు, షాపు ఓనర్లు.. ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు 8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భూపిందర్ సింగ్, సోహన్ చాంద్ నేతృత్వంలోని ఆందోళనకారులు.. ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అయితే వాళ్లను పోలీసులు అడ్డుకోవడంతో.. ఘర్షణలు తలెత్తాయి. సింగ్, చాంద్‌ను అరెస్టు చేశారు. సోమవారం జరిగిన ఘర్షణకు చెందిన ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ప్రదర్శన చేపట్టారు.



## హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం ఫిక్స్

రాంచీ: జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం కూటమి ఘనవిజయం సాధంచడంతో జార్ఖండ్ కొత్త ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ తిరిగి పగ్గాలు చేపట్టనున్నారు. నవంబర్ 28వ తేదీ గురువారంనాడు ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సహా 'ఇండియా' కూటమికి చెందిన అగ్రనేతలు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ప్రధాన హేమంత్ సోరెన్ ఇటీవల స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాను కలిసి ఆహ్వానించారు. హేమంత్ సోరెన్ కూటమి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 81 స్థానాలకు గాను 56 స్థానాలు గెలుచుకుని రెండోసారి కూడా అధికారాన్ని సొంతం చేసుకుంది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే 24 స్థానాలు సొంతం చేసుకుంది. బర్హాయిత్ నియోజకవర్గం నుంచి తిరిగి హేమంత్ సోరెన్ 39,491 ఓట్ల ఆధిత్యంతో బీజేపీ అభ్యర్థి గామ్లియెల్ హెంబ్రోమ్‌పై గెలుపొందారు. 43 స్థానాల్లో పోటీ చేసిన జేఎంఎం పార్టీ చరిత్రలోనే అత్యధికంగా 34 సీట్లు గెలుచుకుంది. కూటమి భాగస్వాములైన కాంగ్రెస్-16, ఆర్జేడీ- 4, సీపీఐ (ఎంఎల్)- 2 సీట్లు గెలుచుకున్నాయి. కొత్తం ప్రభుత్వంలో ఆర్జేడీకి ఒక సీటు దక్కే అవకాశం ఉంది. హేమంత్ సోరెన్ తిరిగి సీఎం పగ్గాలు చేపట్టేందుకు వీలుగా లెజిస్లేచర్ పార్టీ నేతగా ఆయనను 'ఇండియా' కూటమి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దీంతో గత ఆదివారంనాడు ఆయన గవర్నర్ సంతోష్ కుమార్ గాంగ్వార్‌ను కలిసారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. 2000 నవంబర్ 15న బీహార్ నుంచి జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 14వ ముఖ్యమంత్రిగా సోరెన్ బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఎం పదవిని సోరెన్ చేపట్టడనుండటం ఇది నాలుగోసారి.



## తుఫాన్ గండం.. ఆ ప్రాంత వాసులకు బిగ్ అలర్ట్

ఏపీపై తుఫాన్ ప్రభావం కనిపిస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడి తుఫాన్ గా మారనుంది. శ్రీలంక తీరాన్ని అనుకొని తమిళనాడు వైపు పయనిస్తుంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈరోజు నుండి వచ్చే నెల ఒకటో తేదీ వరకు మోస్తారు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళకూడదని అలర్ట్ చేసింది. తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని హెచ్చరించింది. గడచిన 6 గంటల్లో వాయుగుండం గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతుంది. ట్రింకోమలీకి ఆగ్నేయంగా 120 కిమీ, నాగపట్టణానికి దక్షిణ ఆగ్నేయంగా 370 కి.మీ, పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 470 కి.మీ, చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 550 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమై ఉందని అధికారులు తెలిపారు.

## ఇజ్రాయెల్‌తో సంధికి మేం సిద్ధమే: హమాస్

ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో.. హమాస్ కూడా కాల్పుల విరమణకు సిద్ధమంటూ ప్రకటించింది. గాజా స్ట్రిప్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి సుముఖత వ్యక్తం చేసింది. 'కాల్పుల విరమణ, ఖైదీల మార్పిడి ఒప్పందానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ విషయాన్ని ఈజిప్టు, ఖతార్, తుర్కియేలోని మధ్యవర్తులకు తెలియజేశాం' ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇజ్రాయెల్ షరతులకు హెజ్‌బొల్లా ససేమిరా అన్నప్పటికీ ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు శాంతి ఒప్పందానికి అంగీకరించారని.. పశ్చిమాసియాలో బలప్రయోగం ద్వారా ఏదైనా సాధించవచ్చనే ఆయన భ్రమలు పటాపంచలయ్యాయని పేర్కొంది.

# రేషన్ డీలర్లకు మార్జిన్ పెంచే యోచన లేదు

### లోక్‌సభలో స్పష్టం చేసిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి





ప్రజాపంపిణీ(పీడీఎస్) కార్యక్రమంలో రేషన్ డీలర్లకు మార్జిన్ పెంచే ఆలోచనేదీ కేంద్రం దృష్టిలో లేదని కేంద్ర ఆహార శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బుధవారం లోక్‌సభలో స్పష్టం చేశారు. అయితే కేంద్రం నిర్ణయించిన మార్జిన్ల కంటే పెంచి ఇచ్చేందుకు రాష్ట్రాలకు స్వేచ్ఛ ఉందని ఈ అంశంపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2022 ఏప్రిల్‌లో సవరించిన ఆహార భద్రత నిబంధనల మేరకు డీలర్లకు క్వింటాల్‌కు ఇచ్చే మార్జిన్ రూ.90. జనరల్ కేటగిరీ రాష్ట్రాల్లో ఈ మొత్తానికి మరో రూ.21 కలిపి ఇస్తారు. అదే ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల్లో క్వింటాల్‌కు రూ.180తోపాటు అదనంగా మరో రూ.26 కలిపి ఇస్తారు. కాగా రేషన్ షాపులకు లైసెన్సులు ఇవ్వడం, వాటి పర్యవేక్షణ నిర్వహణ బాధ్యతలు పూర్తిగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపైనే ఉన్నాయని కేంద్రమంత్రి గుర్తుచేశారు. డీలర్లకు ఇచ్చే వాస్తవ మార్జిన్, కమిషన్‌ని నిర్ణయించడంలో కేంద్రానికి ఎటువంటి పాత్రా లేదని స్పష్టం చేశారు. కాగా ప్రయాణికుల విమానాలకు ఈ ఏడాది మొత్తం 994 ఉత్తుత్తి బెదిరింపు కాల్స్ వచ్చాయని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మహెూల్ బుధవారం పార్లమెంటులో తెలిపారు. ఈ బెదిరింపు కాల్స్ తీవ్రతను అంచనా వేసి పటిష్ట చర్యలు తీసుకొనేందుకు పౌర విమానయాన భద్రత బ్యూరో(బీసీఏఎస్) పటిష్ట భద్రతా ప్రణాళికను రూపొందించిందని ఆయన వివరించారు. అందులో భాగంగా దేశంలో ప్రతి విమానాశ్రయానికి ఒక ప్రత్యేక బాంబు బెదిరింపు తీవ్రత అంచనా కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా సామాజిక మాధ్యమాల్లో అసభ్య సమాచారాన్ని(కంటెంట్) నివారించేందుకు ఇప్పుడున్న చట్టాలను మరింత కఠినతరం చేయాల్సి ఉందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో చెప్పారు.

# బాల్య వివాహరహిత భద్రాద్రికై ప్రతిజ్ఞ పూనుదాం...

## జిల్లా పాలనాధికారి జితేష్. వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**




బాల్యవివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని అందుకు అందరం కలిసి బాల్యవివాహాలను చేయము ప్రోత్సహించము అని ప్రతిజ్ఞ కోణాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు .యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాల్వంచ నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈరోజు దేశవ్యాప్తంగా బాల్య వివాహల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో ఒకేసారి ప్రతిజ్ఞ చేస్తున్నారని ఇది బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని సూర్యపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది అని ఆ ధర్మాన్ని కాపాడే సమయంలో ప్రభుత్వం అక్కడ ఉంటుందని బాల్య వ్యవహారాల నిర్మూలనలో కూడా పూర్తిస్థాయి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పారాలిగల్ వాలంటీర్ల ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు చిన్నపిల్లలకు మ్యారేజ్ చేస్తే పెళ్లి చేసిన వారికి పురోహితుడికి వచ్చిన బందు గణాల పై కేసు నమోదు అయితే రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయలు వరకు విధించవచ్చునని తెలిపారు. బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు. మనకు గర్ల్ చైల్డ్ బంగారంతో సమానము అని అన్నారు వారిని బంగారంలా చూసుకోవాలని అన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహం అనేది చట్టరీత్యా నేరము దీనికి పాల్పడిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది అని తెలిపారు.అలాగే బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి బాలికలే కాకుండా బాలురకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు.మరో అతిథి జిల్లా సంక్షేమ అధికారి లెనినా మాట్లాడుతూ సంక్షేమ శాఖ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాల బాలికల శ్రేయస్సుకై అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు క్షేత్రస్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులు నిరంతరం పనిచేస్తూ ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే వెళ్లి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ బాలలను వారి యొక్క విద్య కొనసాగేలా చూస్తున్నట్లు తెలిపారు.జిసిడిఓ అన్నామణి మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని బాలికలు అందరూ చదువులలో ఆటలలో రాణించాలని నేటి బాలలే రేపటి పౌరులని మీ మేధస్సు దేశానికి ఎంతో అవసరం అని తెలిపారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరి కుమారి మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా బాలలకు అన్ని రకాల సేవలను అందిస్తున్నామని ఎవరైనా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు.బాల్య వివాహాలు లేని భద్రాద్రి కొత్తగూడెం కై ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకొని ప్రజల భాగస్వామ్యంతో త్వరలోనే ఆ అక్కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత రెండున్నర సంవత్సరాలుగా బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ తల్లిదండ్రు లకు బాల బాలికలకు ప్రజలకు బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ వారి పిల్లలు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఒక బాలి వివాహ నిరోధక అధికారిని ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది అని కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి కారు బాల్య వివాహ ముక్త్ భారత్ అనే క్యాంపెయిన్ను ప్రారంభించినట్లు తెలిపారు అందులో భాగస్వాములు అవ్వడం ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు .అనంతరం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రతిజ్ఞ జరిగే సమయంలోనే బాల బాలికలు అందరి చేత కలెక్టర్ బాల్య వివాహ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు సాదిక్ పాషా, అంబేద్కర్,జిల్లా సంక్షేమ అధికారిని లెనిన్, జి సి డి ఓ అన్నామని, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డి సి పి ఓ హరి కుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని తులసి, సీనియర్ అడ్వకేట్ మెండు రాజమల్లు, ఏఐడీ కుటుంబరావు, శేఖర్, మోహన్, జ్యోతి, 1098 టీం, సఖి వన్ స్టాప్ సెంటర్ టీం, డిస్టిక్ హబ్ టీం, అంగన్వాడీలు ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల హైదరాబాద్ ఎన్ హెచ్ ఎం కార్యాలయం ముందు నిరసన

### నేషనల్ హెల్త్ మిషన్ పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోఠి ఎన్హెచ్ఎం కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన ఎన్హెచ్ఎం ఉద్యోగులు

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ నవంబర్ 27**

గ్రామీణ స్థాయిలో పేదలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్హెచ్ఎంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పనికి తగిన జీతం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. నర్సింహ విమర్శించారు. కోఠిలోని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ క్యాడర్ల ఉద్యోగులతో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. నరసింహ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి ఎన్ హెచ్ ఎం వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు సుప్రీమ్ కోర్టు తీర్పు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉండగా 10 సంవత్సరాలుగా ఆ విధానాలకు పాతాలోనికి తొక్కేశాన గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మండిపడ్డారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు పెంచాలని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్ కార్డు ,హెల్త్ ఇన్సూరెన్స్, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, 7 నెలల పి.ఆర్.సి బకాయిలు గత ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సరికొండ సురేష్ గౌడ్, జనగాం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ఎన్.శ్రీనివాస్, గౌరీ ,చంద్రకళ గౌసుద్దీన్ ,సతీష్ కుమార్, సిద్దు, శంకర్ నాయక్, లక్ష్మి, బాలు, సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి....!

### ఎంఈఓ రమాదేవి... లైన్స్ ఎంజిఎఫ్ మదన్ మోహన్...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**

విద్యార్థులు శారీరక మానసిక దృఢత్వం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయని విద్యుత్ తో పాటు క్రీడలు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని భద్రాచలం మండల విద్య అభివృద్ధి అధికారి రమాదేవి లైన్స్ క్లబ్ పి ఎం జె ఎఫ్ మెంబర్ మదన్ మోహన్ అన్నారు. బుధవారం స్థానిక నన్నపనేని మోహన హైస్కూల్ జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు లెన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో క్రీడా పరికరాలను అందించారు ఈ సందర్భంగా భద్రాచలం లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిట్టి నీడు రామలింగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు లైన్స్ క్లబ్ అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని అభిప్రాయపడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లైన్స్ క్లబ్ బాధితులకు అండగా ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహిస్తుందని ఇప్పుడు విద్యార్థులకు కూడా క్రీడా పరికరాలను అందించి మరోసారి లైన్స్ క్లబ్ తమ ఔదార్యాన్ని చాటుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి సీతారాం రెడ్డి లైన్స్ సభ్యులు భీమవరపు వెంక రెడ్డి పల్లంటి దేశప్ప గాదే మాధవరెడ్డి దాట్ల రాజు అను గోజు నరసింహ చారి ఉడతా రమేష్ తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష

### ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పుబ్యూరో కరీంనగర్ నవంబర్ 27**

భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష లాంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు అన్నారు. తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత అధ్యయన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృత భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని ,దేశానికి తలమానికంగా చెప్పే రామాయణ, మహాభారత, పురాణైతిహాసాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతం అమృత భాష అని, భారతీయ సంస్కృతికి మూలం అని చెప్పారు.విదేశాల్లో సంస్కృత వైజ్ఞానిక గ్రంథాల అధ్యయనట పరిశోధన జరుగుతోందని, విదేశీయులు ఎందరో సంస్కృతం నేర్చుకోవడానికి మొగ్గు చూపెడుతున్నాం న్నారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి మాట్లాడుతూ సంస్కృతాన్ని కేవలం మార్కుల కోసం కాకుండా వైజ్ఞానిక గ్రంథాలని అధ్యయనం చేయడానికి నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు, సంస్కృత భాషాభిమానులు కళాశాలలోని సంస్కృత అధ్యయన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో తెలుగు భాషా అధ్యక్షులు డాక్టర్ ఎం లక్ష్మణరావు , కేంద్ర శిక్షిక లెక్కల రమ , తెలుగు ఉపన్యాసకులు తిరుపతి, పరిమళ, శ్రీలత, స్వరాజ్యం లతో పాటు ఉపన్యాసకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## అంతరించిపోతున్న బీసీ కులవృత్తులు...!

### సంక్షేమంకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ కు విజ్ఞప్తి.

### పోలాస నరేందర్,మాజీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం.

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 27 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పది జిల్లాలలో నిర్వహించిన బీసీ కమీషన్ బహిరంగ విచారణలో బీసీ ల స్థితి గతుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో బహిరంగ విచారణ చేపట్టడం జరిగింది. బీసీ కమీషన్ చేపట్టిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాలు వారి వృత్తులలో ఏర్పడుచున్న ఇబ్బందుల గురించి మరియు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా,విద్య పరంగా, ఉపాధి పరంగా ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులను బీసీ సంఘాల ద్వార రాష్ట్ర బీసీ కమీషన్ చెర్మెన్ గోపిషెట్టి నిరంజన్కి పలు వినతి పత్రాలు సమర్పించి నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాల నేతల ద్వార వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కా రం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమీషన్ నివేదిక సమర్పించనున్నట్లుగా దిన పత్రికల ద్వార తెలి సింది. బీసీ కమీషన్ తరు పున ప్రభుత్వానికి నివేధిం చనున్న ప్రతిపా దనలో ,పూ ర్వం నుండి వస్తున్న బీసీ కులవృ త్తులు అంతరించి పోకుం డ ,బీసీ కులవృత్తుల పైననే



నేటికీ జీవ నాన్ని సాగిస్తున్న బీసీ కుల వృత్తులను కాపాడుటకై, బీసీల కు జీవనోపాధి య ధా విధిగా కల్పించుటకు గాను, బీసీ కులాలకు కుల వృత్తుల సంక్షేమం కొరకు ఆర్థిక కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని,ఆర్థిక కార్పొరేషన్ లకు అధిక మొత్తం లో నిధులు కేటాయించుట కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయగలరని బీసీ కమీషన్ చైర్మన్ ని మరియు గౌరవ సభ్యులను కోరుచున్నాను. బీసీ జనాభా ప్రాతిపదికపై రాజకీయంగా,విద్య పరంగా, ఉపాధిపరంగా, రిజర్వేషన్లను కల్పించాలని, బీసీ బాలుర, బాలికల సంక్షేమ హాస్టళ్లలో పూర్తి స్థాయి వసతులతో సౌకర్యాలను కల్పించాలని,విద్య పరంగా కూడ అన్ని సౌకర్యాలు కల్పించాలని ,బీసీ కమీషన్ ద్వార రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను. మరొక ముఖ్య విషయం తమ బీసీ కమీషన్ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులానికి బదులుగా కాలం నెంబర్ 75,76,77,78,79, కాలాలలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల వృత్తులను పేర్కొన్నారు. కులవృత్తుల బదులుగా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులం ఏర్పాటు చేయగలరని మీ ద్వార ప్రభుత్వాన్ని కోరుచున్నాను.తమ బీసీ కమీషన్ కు వివిధ బీసీ కుల సంఘాలు సమర్పించిన వినతి పత్రాలన్నిటికి పరిష్కారమార్గాలు చూపిస్తారని ఆశిస్తున్నాను.



## మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలి

**ఎండపల్లి, నవంబర్ 27( ప్రజా తీర్పు ప్రతినిధి )**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేపట్టే దురాలోచనను ఉపసంహరించుకోవాలని, దీని ద్వారా మాలలకు, మాల ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 1న సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే మాలల సింహ గర్జన సభకు ఎండపల్లి మండలం నుండి మాల కులస్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని, మన గళం విప్పి, మాలల ఐక్యతను చాటి, సభను జయప్రదం చేయాలని మండల మాల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎండపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి, జై భీమ్.. నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బొల్లం మల్లేశం,మండల అధ్యక్షులు రెడ్డి మల్ల తిరుపతి, మండల నాయకులు గౌరీ ప్రభాకర్, బంద్ర గంగాధర్, గంధం కిరణ్, కేదం విజయ్ కుమార్, కోడి గంగయ్య, కంది విష్ణు, దేవి రవీందర్, గాదం భాస్కర్, దేవి అనిల్, కేదం చంద్రయ్య, జువ్వ శ్రీనివాస్, సూదమల్ల విష్ణు, బత్తుల శ్రీనివాస్, గుమ్మడి వినోద్, ఆల్క సుందర్, కారంగుల శ్రీనివాస్, దాసండ్ల ప్రణయ్, మేకల లక్ష్మణ్, నూకల దామోదర్, గౌరి చిరంజీవి, నమిలికొండ రాజలింగయ్య, రెడ్డిమల్ల నవీన్ లతోపాటు మాల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే రికార్డ్ స్థాయిలో వరి ధాన్యం దిగుబడి.

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల ఎకరాలలో వరి సాగు... 1.53 కోట్ల టన్నులు వరి ధాన్యం దిగుబడి. 21.70 లక్షల టన్నులకు పైగా కొనుగోళ్లు చేసిన ప్రభుత్వం 16 లక్షల టన్నుల దొడ్డు రకం. 5.67 లక్షల టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు ఇప్పటి వరకు 5000 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు! 2,700 కోట్లు రైతులకు నగదు చెల్లింపు. గత వానాకాలం కంటే 2.447 ఎక్కువ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జనవరి 10 వరకు కొనసాగానున్న ధాన్యం కొనుగోళ్లు. పేదలకు త్వరలో తెల్ల రేషన్ కార్డులు, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి చేస్తుంది అని అనిల్ కుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు.



# కొత్తగూడెం ఎయిర్‌పోర్టు.. ఈ గ్రామాల మధ్యే, వడివడిగా అడుగులు..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**




కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే వరంగల్ ఎయిర్‌పోర్టుకు నిధులు మంజూరు చేయగా.. రెండో ప్రాధాన్యంగా కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై దృష్టిపెట్టారు. ఈ మేరకు భూసేకరణ, సాధ్యాసాధ్యాలపై అధికారులు కసరత్తు మ్మొదలుపెట్టారు. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే ప్రజలకు కనెక్టివిటీ మెరుగు కానుంది.తెలంగాణలో కొత్తగా 4 ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఒక్కటే ఉండగా.. వరంగల్ మామూనూరులో, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే వరంగల్ మామూనూర్ విమానాశ్రయ పునరుద్ధరణకు నిధులు మంజూరు చేశారు. తాజాగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.జిల్లాలో సుమారు 950 ఎకరాలను గుర్తించగా.. విమానాశ్రయానికి సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI)ని ఇటీవల కోరింది. లోకేషన్, 10 సంవత్సరాల వాతావరణ డేటా వంటి అన్ని వివరాలను అధ్యయనం కోసం కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు అధికారిక వర్గాలు వెల్లడిం చాయి. కాగా, రాష్ట్రంలో 4 విమానాశ్రయాలను ప్రతిపాదిం చగా.. కొత్తగూడెం ఎయిర్‌పోర్టును గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంగా పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది.కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలం గుడిపాడు-బంగర్లుజాల గ్రామాల మధ్య ఎయిర్‌పోర్టును గత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఆ స్థలం సరిపోవడం లేదని ఏఏఐ అధికారులు వెల్లడించారు. దీంతో జిల్లా యంత్రాంగం కొత్తగూడెం మండలం రామవరం, సుజాతనగర్, చుంచుపల్లి గ్రామాల్లో భూమిని గుర్తించింది. ఈ గ్రామాల మధ్యే ఇప్పుడు కొత్త ఎయిర్‌పోర్టును నిర్మించనున్నారు. కానీ ప్రతిపాదిత స్థలంలో పాక్షికంగా అటవీ భూమి ఉంది. దీనికి పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ నుండి క్లియరెన్స్ రావాల్సిన అవసరం ఉంది. ఆయా అనుమతి రాగానే స్వాధీనం ప్రక్రియ ప్రారంభ మవుతుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరానికి 270 కి.మీ దూరంలో కొత్తగూడెం ఉంటుంది. దీంతో ఇక్కడ విమానాశ్రయం కచ్చితంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దాంతో పాటుగా జిల్లాలో సింగరేణి కార్యాలయాలు, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయి. కాబట్టి మెరుగైన కనెక్టివిటీ ఉంటుంది. భద్రాచలం రామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు కూడా ఈ ఎయిర్‌పోర్టు ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఎయిర్‌పోర్టు విషయమై.. సీఎం రేవంత్ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఇప్పటికే మాట్లాడారని అధికార వర్గాలు చెబుతున్నాయి. సాధ్యాసాధ్యాల అధ్యయనం పూర్తి చేసి త్వరలోనే విమానాశ్రయ ప్రాజెక్టును చేపట్టడానికి కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు...

## జిల్లా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఘనంగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావుపటేల్ జన్మదిన వేడుకలు

### నిర్మల్‌లో మహిళలకు చీరాల పంపిణీ

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 27)**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు,ముధోల్ నియోజకవర్గం ఇంచార్జి భోస్లే నారాయణ రావు పటేల్ జన్మదిన వేడుకలను జిల్లాజిల్లా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బుదవారం రోజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని విశ్వనాథన్ పేట్‌లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎంబడి.రాకేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసమే పరితపించే గొప్ప వ్యక్తి నారాయణ రావు పటేల్ అని ఆయన తన పదవి కాలంలో ఎందరినో నిరుపేదలను ఆదుకున్నారని ఆయన కొని ఆడారు.



## భద్రాచలం అభివృద్ధి మండలంగా ఏర్పాటు చేస్తూ జీవో విడుదల

### కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ ....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**



భద్రాచల పట్టణాన్ని మండలం గా ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం నియోజకవర్గం ఎంతో నష్టపోయిందని, ఆ తర్వాత రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు భద్రాచలాన్ని అభివృద్ధి ఆమడ దూరంలో ఉంచిందని. అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే ఒక గ్రామపంచా యతీగా ఉన్న భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయ తీలుగా విభజిస్తూ జీవో విడుదల చేసి భద్రాచల పట్టణాన్ని ముక్కలుగా విభజించే ప్రయత్నం చేశారని. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు పంచా యతీల జీవోకు వ్యతిరేకంగా ఆ జీవో రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగా నేను కోర్టును సైతం ఆశ్రయిం చడం జరిగిందని.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గంనీ అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.కాంగ్రెస్ పార్టీ చెప్పిందంటే చేస్తుంది అని ఈ జీవో ఒక ఉదాహరణ అని, ఈరోజు విడుదలైనటువంటి జీవోలో భద్రాచలాన్ని ఒకే మండలంగా, ఆ మండలంలో భద్రా చలం ఒకే గ్రామపంచా యతీగా ఉంచటం భద్రాచల ప్రజలందరూ ఎంతో ఆనందించదగ్గ విషయ మని. భద్రాచల గ్రామానికి గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్ ఎన్నికలు జరిపేందుకు ఈ జీవో ద్వారా పరిష్కారం చూసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కకి,మంత్రి వర్యులు సీతక్క కి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావు కి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, భద్రాచలం ప్రాంత సమస్యను సీఎం దృష్టికి,మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యను పరిష్కారం చూపే దిశగా నడిపించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకి, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అటవీ అభి వృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంపై హర్షం వ్యక్తం చేసిన వారిలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబలుసు నాగ సతీష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,బీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, ఆర్ జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీని వాస్ మగపు రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఈదులకుంట చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

ఆక్రమణకు గురవుతున్నశేరిలింగంపల్లి మండలం ఖానా మెట్ లో గల ఈదులకుంట చెరువును బుధవారం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ రెవెన్యూ, హైడ్రా అధికారులతో కలిసి మరోసారి పరిశీలించారు. గత కొంతకాలంగా పత్రికల్లో వచ్చిన కథనాలు, సీపీఎం నాయకుల ఫిర్యాదు నేపథ్యంలో శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ డివిజన్ ఖానా మెట్ లో గలఈదులకుంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖానామెట్ సర్వే నెంబర్ 7 లో గల 6 ఎకరాల 5 గుంటల విస్తీర్ణం గల ఈదులకుంటను ఓ రియలేస్టేట్ సంస్థ చెరువును పూడుస్తున్నారని సీపీఎం నాయకులు శోభన్, కృష్ణలు పలుమార్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకువచ్చారు. విలేజ్



మ్యాప్ ను పరిశీలించిన ఆయన అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఈదులకుంట చెరువు ఏ మండల పరిధి లోకి వస్తుంది. ఓవర్ ల్యాపింగ్ ఎలా అయింది, సర్వే వివరాలపై ఆరా తీశారు. చెరువులో ఎవరు నిర్మాణం చేపట్టారు. వారికి ఉన్న రికార్డులు ఎంటనేది కూకట్ పల్లి, శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుల్లో ఎవరు నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. 6.05 ఎకరాల్లో విస్తరించి ఉన్న చెరువును పరిరక్షించాలని సీపీఎం నాయకులుఅవసరం అయితే మరోసారి ఈదులకుంటను పరిశీలిస్తామని, నిర్మాణదారులకు ఉన్న డాక్యుమెంట్లను, గతంలో సర్వే చేసిన రిపోర్ట్ లను కూడా రంగనాథ్ పున పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఈదులకుంట చెరువు ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని అన్నారు. శేరిలింగంపల్లి మండలంలోనే అత్యధిక చెరువులు కబ్జాలకు గురైనట్లు గుర్తించామని ప్రతి చెరువును కాపాడేందుకు కృషి చేస్తామని రంగనాథ్ అన్నారు. హైడ్రా కమిషనర్ వెంట హైడ్రా అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**ఎండపల్లి, నవంబర్ 27( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల( మోడల్ స్కూల్ ) ల్లో ఏడవ తరగతి విద్యనభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ (అండర్-14) పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు.ఏడవ తరగతి చదువుతున్న ఎన్. ఇంద్ర ప్రియదర్శిని, ఆర్. అర్చన, కే. నరేన్ కార్తికేయ లు ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి (ఎస్ జి ఎఫ్ అండర్ 14 ) రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు బైకని కొమరయ్య, ఎం. సంజీవరావు, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.




## డిస్ట్ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ మీట్‌కి సెలెక్ట్ అయిన ఆదిత్య మౌర్య...

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

మియాపూర్ శ్రీ వశిష్ట కళాశాలలో ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న మహంకాళి ఆదిత్య మౌర్య ఈ నేల 22వ లాలాగూడ రైల్వే మిక్స్‌డ్ స్కూల్‌లో జరిగిన డిస్ట మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ మీట్ కి సెలెక్ట్ అయ్యాడు, 23 మరియు 24వ తేదీన జరిగిన స్టేట్ మీట్ లో మరాళ వచ్చే నెల 8వ తేదీన గోల్డ్ మెడల్ సాధించారు. 15వ వరకు నోయిడా లో జార్జ్ స్కూల్ అఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి ఎంపిక అయ్యాడు. అందుకు ఆదిత్య మౌర్య తల్లిదండ్రులు మరియు తన కోచ్ హరీష్, కార్తీక్ లు మరియు కాలేజీ యాజమాన్యం,కాలేజీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## మోషన్ ఎమర్జెన్సీ టీంకి సన్మానం చేసిన బీఆర్ఎస్ నాయకుడు రవి యాదవ్.

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదుబండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ పాపి రెడ్డి కాలనీ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ పరిశుభ్రం చేసిన ( ఏం ఈ టీ ) మోషన్ ఎమర్జెన్సీ టీం వాళ్లకు సన్మానం చేసి. మన చుట్టుపక్క పరిసరాలు చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని ఎటువంటి ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండాలంటే చెత్త వెయ్యకుండా ప్రతి ఒక్క పౌరుడు అడుగు ముందుకే వేయాలి అప్పుడే భారతదేశం ముందుకు సాగుతుంది అని చెప్పుకొచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ మరియు పాపి రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 29న జరుగు దీక్షా దివాస్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయప్రదం చేయాలి

### వనమా రాఘవ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**

కొత్తగూడెం నియోజకవర్గానికి నుండి 1000 కార్యకర్తలు కు తగ్గకుండా దీక్షా దివాస్ కార్యక్రమానికి తరలి రవాలి దీక్షా దివాస్ కార్యక్రమం సన్నాహక సమావేశం లో పాల్గొని నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి ప్రసంగించిన .వనమా రాఘవ 29వ తేదీన దీక్ష దివాస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గం నుండి 1000 మందికి తగ్గకుండా కార్యకర్తలు హాజరుకావాలని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ .ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ లు బుక్య సోనా, బాదావత్ శాంతి, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## హరిహర సుతుడు అయ్యప్ప సేవలో శ్రీరాములు అందెల

### ఆపదలను తీర్చే దైవం హరిహర సుతుడు అయ్యప్ప- శ్రీరాములు అందెల.

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)..**

మహేశ్వరం నియోజకవర్గం హర్షగూడ గ్రామంలో శ్రీ రూప్ సింగ్ గారి పదునెట్టాంబడి మహా పడిపూజ మహొత్సవంలో లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లి గారు హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయని.. చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్ గారు, కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజామోని రాజు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్, శ్రీధర్ గౌడ్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## జల్‌పల్లి మున్సిపాలిటీలో KLR*

**మహేశ్వరం నియోజకవర్గ (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)..**

జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో వ్యాపారవేత్త సకారం... నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి KLR పాల్గొన్నారు.మైనార్టీ నాయకులు జహంగీర్ ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీలో కిచ్చెన్న పర్యటించారు.గృహ ప్రవేశం సందర్భంగా దేవాతా మూర్తులకు పూజ చేశారు లక్ష్మారెడ్డి.అనంతరం KLR సహా కాంగ్రెస్ నాయకులను ఇంటి యజమాని సకారం సన్మానించారు.



## నర్సాయపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి, ఉత్సవాలలో పాల్గొన్న కొమ్మూరు ప్రతాప్ రెడ్డి

**సిద్దిపేట ప్రజా తీర్పు ప్రతినిధి,..**

ఎర్రోజు విష్ణు చారి..... జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చేర్యాల మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరు ప్రతాప్ రెడ్డి, సొంత గ్రామమైన నర్సాయిపల్లి లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఉత్సవాలలో పాల్గొన్నారు,, గ్రామ అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి ఓట్ల శ్రీధర్ రెడ్డి, మర్మాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కూస,భానుచందర్ వేచరేణి తిరుపతి,, మరియు మర్మా ముల గ్రామ సోషల్ మీడియా కన్వీనర్,బత్తిని రమేష్ గౌడ్ పలువురు నాయకులు, ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు.



## ఆలయాల్లో నిఘా నేత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

### ధర్మపురి సిఐ ఎ. రాం నరసింహారెడ్డి

**ఎండపల్లి, నవంబర్ 27( ప్రజా తీర్పు ప్రతినిధి )**

దేవాలయాలు, మసీదులు మరియు చర్చీల నిర్వాహకుల%శీ%దరు తమ ఆలయాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఆలయాలన్నింటిలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని వెల్గటూర్ మండల పోలీస్ స్టేషన్ లో ఆలయ నిర్వాహకులు అందరితో ఏర్పాటుచేసిన సమావేశంలో ధర్మపురి సిఐ ఎ. రాం నర్సింహారెడ్డి ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆర్. ఉమాసాగర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని దేవాలయాల పూజారులు, మసీదు, చర్చీల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ మయమైన భద్రాచలం

**అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడేది బి.ఆర్.ఎస్**

**కెసిఆర్ చెప్పినట్టే కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆగం**

**పాలన గాలికి వదిలేసి కెసిఆర్ కుటుంబాన్ని జైలుకు పంపించే విధంగా రేవంత్ పాలన..**

**బీఆర్ఏస్‌కు కేసులు జైలు, కొత్తవి కావు..**

**భద్రాచల సమస్యలపై నిరంతరం పోరాడుతాం**

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**



భద్రాచలం పట్టణంలో బారాస మండల పార్టీ సమావేశం సందర్భంగా ముందుగా స్థానిక బ్రిడ్జి సెంటర్ నుండి సమావేశం జరిగే గుప్తా ఫంక్షన్ హాల్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు..అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ రేగాకాంతారావు పూలమాలవేసి నివాళులర్పించారు..అనంతరం గుప్తా ఫంక్షన్ హాల్ లో భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆపోజిట్ సునీల్ కుమార్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది..ఈ సమావేశంలో పాల్గొన్న రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి కెసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టే విధంగా పాలన జరుగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు..రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై ప్రజలకు ఇబ్బంది వస్తే తెలంగాణ భవన్ ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికగా మారిందని అన్నారు బారాసా కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు...అనంతరం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని నేడు మాయమాటలు చెప్పిన ప్రభుత్వం అధికారం చేపట్టి రైతాంగాన్ని ప్రజలను మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ప్రజా సమస్యలపై బి ఆర్ఎస్ శ్రేణులు పోరాడాలని పిలుపునిచ్చారు...అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో భవిష్యత్తులో ఎగిరేది గులాబీ జెండా అని అన్నారు.. గ్రామాల్లో పట్టణాల్లో మన పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి స్థానిక ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలు గెలిచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు...ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి. వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు చర్ల మండల కన్వీనర్ కో కన్వీనర్ దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కో కన్వీనర్ కనితి రాముడు ఎండి జానీ పాషా. భద్రాచలం మండలం సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్ తుమ్మలపల్లి గణేష్ మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి పూజ లక్ష్మి కెవి రమణ గాడిద దామోదర్ ప్రకాష్ తదితర మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ రంగాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చర్ల మండలంలో దళారులు సిండికేట్ దందా...!

### చర్ల ఎమ్మార్వో కి న్యూ డెమోక్రసీ బృందం వినతి పత్రం.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**

చర్ల మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరకుండా మధ్య దళారులు రైతుల వద్ద వారి పేదరికం ఆసరా చేసుకుని ధాన్యం కొనుగోలు చేసి సరిహద్దు రాష్ట్రాలకు తరలించి అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారని ఏ ఐ టి ఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు గొంది మూయన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ అన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే వచ్చి దాన్యం కొనుగోలు కేంద్రాలు శంకుస్థాపన చేసి క్వింటా బిపిటి సాంబ ఒడ్లు 2360 రూపాయలకు కొనుగోలు చేయాలని చెప్పి వెళ్లారు చర్ల మండలంలో మధ్య దళారులు మాత్రం కింటా వడ్లను 1525 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యం అని ఆయన అన్నారు రైతులు పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినా ఒక్కబస్తా కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రానివ్వకుండా మధ్యలోనే మధ్య దళారులు రైతుల వద్ద నుండి ముందుగానే కొనుగోలు



చేసి సరిహద్దు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని వారు అన్నారు ఇది ప్రతి సంవత్సరం జరుగుతున్న తంతే అని కొట్టి పారేస్తున్నారు అధికారులు ఇక్కడ రెవెన్యూ , పౌర సరఫరాల శాఖల అధికారులు.కళ్ళ ఎదురుగా ప్రధాన రహదారులు పక్కనే దర్జాగా అనుమతులు లేకుండా ధాన్యం బస్తాలు కాటాలు వేస్తూ లారీల్లో పక్క రాష్ట్రాలకు తరలిస్తూ ఉన్నా అధికారులకు ఇవేమీ కనబడకపోవడం ఏమిటి అంటే ఇక్కడ ధాన్యం కొనుగోలు చేసే దళారులు సిండికేట్ గా ఏర్పడి ప్రతి సంవత్సరం రైతుల పంటలను,వారి సంవత్సర ఆదాయాన్ని కొల్ల గొడుతుండడం చూస్తుంటే అధికారులు పనితీరు కనపడుతుందని ఆయన అన్నారు .ఇప్పటికయినా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ధాన్యం కొనుగోలు మధ్య దళారుల నుండి రైతులను కాపాడాలి.. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో సతీష్ ముయ్యన్న స్వరూప్ దుబ్బరాజు చెన్నయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి.

### టీజేఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27**

ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే కేటాయించాలని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్ కోరారు. భద్రాచలం పట్టణంలో రెండవ విడత నిర్మించిన సుమారు 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని అర్హులైన నిరు పేదలను గుర్తించి గతంలోనే ఇండ్లు కేటాయించారని, కొన్ని అనివార్య కారణాలవల్ల కేటాయించిన వారికి ఇండ్లు పంపిణీ చేయలేకపోయారని, గత సంవత్సరం ఇండ్లు వచ్చిన పేదలకే ఆ ఇండ్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా అప్పటి ఇండ్ల జాబితా మారుస్తున్నారనే ప్రచారం జరుగుతుందని, ఏ ఒక్క పేరు మారిన సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సభకు పిలిచిన 117 మంది లబ్ధిదారులకు డిసెంబర్ 9 లోపు ఇండ్ల పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని, ఏ విధమైన అవకతవకలు జరిగేందుకు ఆస్కారం లేకుండా గుర్తించిన పేదలకే ఇండ్లు కేటాయించే విధంగా ఆదేశించాలని ఆయన కోరారు. రాజకీయ కారణాలు పక్కనపెట్టి అర్హులైన పేదలకే ఇండ్లు దక్కాలని ఆయన అన్నారు. ఏ ఒక్క పేరు మారిన ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ఆయన తెలిపారు.





## నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలి

### ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల నవంబర్ 27**

అర్హులకు నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఎంపీడీఓలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన వారి అప్లికేషన్, డిక్లరేషన్, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు ఇతర వివరాల ప్రింట్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జీఎం ఇండస్ట్రీస్‌కు పంపించాలని ఆదేశించారు. దరఖాస్తుల స్క్రూటినీ, ఇతర అంశాలు ఆన్లైన్ లో నమోదు చేసే విషయమై ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఆయా శాఖల అధికారులను సంప్రదించాలని సూచించారు.

**మండలాలు.. మున్సిపాలిటీల వారీగా దరఖాస్తులు..**

సిరిసిల్ల మున్సిపాలిటీలో 101, వేములవాడ మున్సిపాలిటీ లో 72, బోయినపల్లి మండలం లో 178, చందుర్తి మండలంలో 232, ఇల్లంతకుంట మండలంలో 667, గంభీరావుపేట మండలంలో 185, కోనరావుపేట మండలంలో 347, ముస్తాబాద్ మండలంలో 166, రుద్రంగి మండలంలో 61, తంగళ్లపల్లి మండలంలో 372, వీర్నపల్లి మండలంలో 168, వేములవాడ రూరల్ మండలం 38, వేములవాడ అర్బన్ మండలం 237, ఎల్లారెడ్డిపేట మండలం నుంచి 274 దరఖాస్తులు ఆన్లైన్ అయ్యాయి.ఇక్కడ డీఆర్డీఓ శేషాద్రి, ఇండస్ట్రీస్ ఏడీ భారతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఎల్డీఎం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క చొరవతో ఈథనాల్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం.

## దిలావర్ పూర్ గ్రామాల ప్రజలు సంయమనం పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి.

## నిర్మల్ ఎస్పీ డా.జి.జానకీ షర్మిల.

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 27)



నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం లోని ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని గ్రామస్తులు మంగళ వారం పెద్ద ఎత్తున అందువలన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క చొరవతో ఈథనాల్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం అయినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలియజేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను నిలిపివేయలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంత పెద్ద సమస్య అయినా సంయమనం పాటిస్తే పరిష్కరించుకోవచ్చని, ఆవేశాలకు పోతే నష్టం తప్ప ఎలాంటి లాభం ఉండదని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం, రైతులు ప్రజలకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించడం లో మంత్రి సీతక్క చాలా చొరవ తీసుకోవటం వల్ల సమస్యకు పరిష్కారం లభించింద ని ఆమె తెలిపారు. బాధిత రైతులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు విద్రోహకారులకు అవకాశం ఇవ్వకుండా, ఎప్పుడు కూడా తమ సమస్యను సానుకూలంగా పరిష్కరించుకునేందుకే మొగ్గు చూపాలని సూచించారు. దిలావర్ పూర్ ఘటనలో పోలీసు శాఖ పూర్తి సంయమనం పాటించిందని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తన వాహనంలోనే ఘెరావ్ చేయడంతో ఆర్డీవో రత్న కళ్యాణి అస్వస్థతకు గురయ్యారని, ఈ నేపథ్యంలోనే రోప్ పార్టీతో వెళ్లి, ఆర్డీవోను బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి పంపించామని వివరించారు. ఈక్రమంలో కొంతమంది ఆర్డీవో వాహనాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, వారి ప్రయత్నాన్ని నిలువరించామని చెప్పారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించిందని చెప్పారు. 61వ జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సిర్గాపూర్, నర్సాపూర్, కల్లూరు తదితర చోట్ల ట్రాఫిక్ మళ్లింపులను చేపట్టామన్నారు. బుధవారం కూడా పోలీసు శాఖ శాంతియుతంగా వ్యవహరించిందన్నారు. పరిస్థితులు చేయి దాటి పోకుండా ఉండేందుకే కొంతమందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. గ్రామస్తులు పోలీసులపై రాళ్లు విసిరినప్పటికీ లాఠీచార్జి చేయకుండా శాంతియుతంగానే సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, రైతులు, సమీప గ్రామాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఫ్యాక్టరీ పనులను ఆపివేస్తామని ప్రకటించడం హర్షనీయమని ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామాల ప్రజలు సంయమనం పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆమె కోరారు. ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నది కాబట్టి ఎవరూ ఏ రకమైన అసత్య వదంతులను నమ్మి చట్ట వ్యతిరేక చర్యలు చేయవద్దని ఎస్పి గ్రామస్తులకు విన్నవించారు.



## నియోజకవర్గఅభివృద్ధికి నిధులు ఇవ్వండి

### ప్రధాని మోదీని కలిసి కోరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 27)

ముధోల్ నియోజకవర్గఅభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. బుధవారం తెలంగాణ బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ఢిల్లీ బయలుదేరిన సందర్భంగా ప్రధానికి చెప్పిన అంశాలను వివరించారు. ముధోల్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత వైఖరి ప్రదర్శిస్తుందని, కేంద్ర నిధులు ఇచ్చి తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన చదువుల తల్లి బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి రావాలని ఎమ్మెల్యే ఆహ్వానించారు. సి ఎస్ ఆర్ నిధులు, అంతర్ రాష్ట్ర రహదారుల నిర్మాణానికి నిధులు ఇవ్వడంతో పాటు, ఉపాధి హామీ పథకంలో పెద్ద మొత్తంలో నిధులు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సంబంధిత శాఖ మంత్రులకు తెలియజేసి ప్రత్యేక నిధులు కేటాయించేటట్లు చూస్తానని అన్నట్లు ఎమ్మెల్యే పటేల్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రధానికి వివరించినట్లు చెప్పారు. అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను కేంద్రమంత్రికి ఎమ్మెల్యే పటేల్ విన్నవించారు.



## పోలీస్ అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### డిఎస్పీ సతీష్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 27

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంజరిగింది. ఈసిజీ,గైనకాలజీ, బీపి,షుగర్, దంత సమస్యలు, కళ్ళపరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి,గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల జిల్లాలో కొంతమంది పోలీస్ అధికారులు సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని దృష్టికి వచ్చి సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ రోజు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ, తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. మొత్తం 120 మంది సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ వినయ్ కుమార్, ఎస్సైలు సుమన్,సురేష్, రాజశేఖర్,రాజేష్,యాయతి రాజు, జీవన్ రాజు,అశ్వారావుపేట సీఐ కరుణాకర్, వైద్య నిపుణులు ముక్కంటేశ్వర రావు, యుగంధర్ రెడ్డి,కోరా మరియు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రినే బ్లాక్ మెయిల్ చేసి పార్టీని బిల్లా రంగ సమితి (బీఆర్ఎస్)గా మార్చిన నీచుడివి నువ్వు

### కలెక్టర్ ను వాడు వీడు అంటావా కుసంస్కారి

### నేను డమ్మీ క్యాండిడేట్ అయితే మీ డైనమైట్ క్యాండిడేట్ వినోద్ కుమార్ ఎందుకు మూడో స్థానంకు పడిపోయాడు

### కాంగ్రెస్ పై పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మాజీ మంత్రి కేటీఆర్ కు స్ట్రాంగ్ వార్నింగ్..

( తాంద్ర శరత్ రావు - కరీంనగర్, నవంబర్ 27 )




తండ్రి కెసిఆర్ ని గజ్వేల్ ఫామ్ హౌస్ లో బ్లాక్ మెయిల్ చేసి టీఆర్ఎస్ ను బిల్లా రంగ సమితి (బీఆర్ఎస్) గా మార్చిన నీచుడు మాజీ మంత్రి కేటీఆర్ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. శ్రీకృష్ణ జన్మస్థానం పోయి వచ్చిన చెల్లె ఎక్కడ తండ్రి ప్రతిపక్ష స్థానాన్ని తన్నుకు పోతుందోనని పిచ్చి లేసి పోతున్న ఎర్రి రామ్ వు నువ్వు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం జాగ్రత్త కేటీఆర్ అని హెచ్చరించారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తాను డమ్మీ క్యాండిడేట్ అయితే, నీ డైనమైట్ క్యాండిడేట్ బోయిన్పల్లి వినోద్ కుమార్ కరీంనగర్ నుంచి మూడో స్థానంకు ఎందుకు పడిపోయాడని నిలదీశారు. మీకు దమ్ముంటే మళ్ళీ అదే డైనమైట్ వినోద్ కుమార్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేయించాలని డిమాండ్ చేశారు. ఆరడుగుల బుల్లెట్టు బావ బిల్లా తనకు ఎక్కడ ఎసరు పెడతాడో అని కేటీఆర్ అమెరికా పర్యటన అర్థాం తరంగా ముగించుకొని వచ్చి గాయ్ గతర గత్తర అవుతున్నాడని విమర్శిం చారు. కలెక్టర్, ప్రభుత్వాధి కారులపై అటాక్ చేయండి అని తరచూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే తత్వం నీదని విమర్శించారు. నీ సొంత జిల్లా సిరిసిల్ల కలెక్టర్ ను వాడు వీడు అని నోటికి వచ్చినట్లు మాట్లాడే కుసంస్కారివి నువ్వా...నీతులు మాట్లాడేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నదని రాజేందర్ రావ్ పేర్కొనారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రెచ్చగొట్టి వందలాది మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న రాక్షసులు మీరు కాదా అని ప్రశ్నించారు. మీ వైఖరిని చూసే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే గోడకేసి కొట్టారని, ఇప్పుడు అదే పాత రాగం ఎత్తితే బండకేసి ఉతుకుతారు జాగ్రత్త కేటీఆర్ అని వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు.

## రాలకత్వ గ్రామ దళితుల భూములను కంకర క్వారీ క్రషర్స్ అక్రమ కబ్జా నుండి కాపాడండి

పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులో సర్వేనెంబర్ 286 అసైన్ భూముల్లో కొంతమంది కంకర క్వారీ క్రషర్ లకు అక్రమంగా అనుమతులు పొంది పనులు కొనసాగిస్తున్నందున గతంలో ఉన్న కంకర క్వారీ క్రషర్ వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు చెరువుకుంటలు పాడిపంటలు పెంపుడు జంతువులు పశువులు అన్నిటి పైన తీవ్రత నష్టం జరుగుతున్నందున సమస్య పరిష్కారానికి మండల స్థాయి అధికారులు తహసిల్దార్, జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది మా సమస్యల మేం పడుతున్న బాధలను మాకు జరుగుతున్న అపాయాలను అన్నిటిని పరిశీలించి, మాకు న్యాయం చేయమని కోరడంతో ఉన్నత న్యాయస్థానం లావణ్య ప్రసాద్ రాజు సంబంధించిన వారి పైన ప్రభుత్వం తరఫున సమంత శాఖ ద్వారా ,సాటిస్కో ఆర్డర్ రావడం జరిగింది అయితే మరి కొంత మంది మహి కన్స్ట్రక్షన్ పేరుతో ప్రభుత్వ సంబంధిత శాఖల నుండి ఎటువంటి ఎన్ఓసిలు తీసుకోకుండా అక్రమంగా పనులు కొనసాగిస్తూ ముఖ్యంగా దళితులను భయపెడుతూ గతంలో వారికి కేటాయించిన దళిత భూముల్లో అక్రమంగా మట్టిని తోడేస్తూ క్రషర్ నిర్మాణ పనులు కొన సాగిస్తున్నందున ఈరోజు జిన్నారం మండలంలో తాసిల్దారుని కలిసి దళితుల సమస్యలను వివరించడం జరిగింది మరియు రక్షక బటన్ నిలయం ఎస్సై, సి.ఐ కి దళిత రైతులు, గ్రామ రైతులు గ్రామ ప్రజలు, దళిత సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది దళితుల భూములు అక్రమంగా వచ్చి గుంతలు గొయ్యలు తోడుతూ దళితులను భయభ్రాంతులను చేస్తున్నటువంటి మహి కన్స్ట్రక్షన్ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మా దళితుల భూములను కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల దళిత సంఘాలను ఏకం చేసి దళిత ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వం దృష్టి తీసుకుపోతామని డిమాండ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి దళిత రైతులకు, రాలకత్వ గ్రామ రైతులకు గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని వివరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహేష్ ఎస్సీ.ఆర్.పి.ఎస్. పటాన్ చెరువు తాలూకా కన్వీనర్. నాయకులు రాళ్లకత్వ గ్రామ దళితులు గ్రామ ప్రజలు, రాళ్లకత్వ యువజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌లో చేరిన కందుకూరు బీఆర్ఎస్ నాయకులు.

### హస్తం పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్.

మహేశ్వరం నియోజకవర్గం
(ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)..

కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు పూర్తి న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి పలువురు ఉద్యమకారులు హస్తం గూటికి చేరారు. వారికి మూడు రంగుల కండువాలు కప్పి పార్టీలోకి కిచ్చెన్న ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... యావత్ తెలంగాణ సమాజాన్ని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేథావులను సైతం నట్టేట ముంచి గద్దెనెక్కి... తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తమకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి గారు నెరవేర్చుతారని ఆశాభావం వ్యక్తం చేశారు ఉద్యమకారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణానాయక్, నర్సింహాచారి సహా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన రమేష్ చారి, గుడ్లపల్లి రాములు, పద్మ, అమృత, పి.నర్సింహా, బాషాగౌడ్, గడిగ రవి, జంగయ్య సహా పలువురు కండువాలు కప్పుకున్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ప్లెక్సీల తొలగింపులో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం ఎందుకు

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి...?

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట నవంబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ఫ్లెక్సీలు కొన్ని రోజులుగా రోడ్లకు ఇరువైపులా ఉండడంతో పలుమార్లు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన వాటిని తొలగించడంలో నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రోడ్డుకు ఇరువైపులా పెట్టడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ,ఆరోపిస్తూ వాటిని తొలగించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కు వినతి పత్రం సమర్పించారు. టిఆర్ఎస్ నాయకులు పలుమార్లు ఎంపీడీవో సత్యనారాయణకు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కుతెలుపగా పట్టించుకోలేదని ఆరోపించారు. సీన్ ఉల్టా పలటగా మారింది. రోడ్డు పై కాంగ్రెస్ పార్టీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీలు గ్రామంలో అనేక చోట్ల ఉన్న ఫ్లెక్సీల ను పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వదిలేసి బి ఆర్ ఎస్ నాయకులు పెట్టిన ఫ్లెక్సీ లు మాత్రం పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలించగా కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు మాత్రం యదావిధిగా కొత్త బస్ స్టాండ్ నుండి మొదలుకొని గ్రామంలోపలీ వరకు దర్శనం ఇస్తున్నాయి. ఇదిలా ఉండగా కొంతమంది ఒక్కొక్క షాపుకు రెండు, మూడు ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసి ప్రధాన రహదారిపై పెద్దపెద్ద బండరాయిలతో ఏర్పాటు చేశారు. వాహదారులు పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసినా కూడా వాటిని తీసేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగ పంచాయతీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.






## టెస్టు బౌలర్లలో బుమ్రాకు టాప్ ర్యాంక్..

న్యూఢిల్లీ: ఐసీసీ తాజా ర్యాంకులను రిలీజ్ చేసింది. ఫాస్ట్ బౌలర్ బుమ్రా ఐసీసీ మెన్స్ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ కొట్టేశాడు. నెంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో.. బుమ్రా కీలకమైన 8 వికెట్లు తీసుకున్నాడు. దీంతో ఆ మ్యాచ్‌లో ఇండియా 295 రన్స్ తేడాతో విజయం సాధించింది. అయితే బౌలర్ల ర్యాంకింగ్స్ జాబితాలో.. కగిసో రబడ, జోష్ హేజిల్‌వుడ్‌ను దాటేశాడు బుమ్రా. ఈ ఏడాది ఫిబ్రవరిలో.. ఇంగ్లండ్‌పై 9 వికెట్లు తీసి మెన్స్ బౌలింగ్‌లో టాప్ ర్యాంక్ సాధించాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో కూడా మేటి ప్రదర్శన ఇచ్చాడు. అయితే రబడ అతన్ని ఓవర్‌టేక్ చేసినా.. మళ్లీ పెర్త్ మ్యాచ్‌తో బుమ్రా అగ్రస్థానానికి చేరుకున్నాడు. టెస్టు బౌలర్ల జాబితాలో మొహమ్మద్ సిరాజ్ ప్రస్తుతం 25వ స్థానంలో ఉన్నాడు.టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో సెంచరీ హీరో జైస్వాల్ రెండో స్థానంలో నిలుచున్నాడు. పెర్త్ మ్యాచ్‌లో 161 రన్స్ స్కోర్ చేసిన అతను కీలకమైన పాయింట్లు సాధించి ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. జైస్వాల్ 825 పాయింట్లతో కెరీర్ బెస్ట్‌గా నిలిచాడు. రూట్ కన్నా 78 పాయింట్లు వెనుకబడి ఉన్నాడతను.పెర్త్ మ్యాచ్‌లో 89 రన్స్ స్కోర్ చేసిన ట్రావిస్ హెడ్ బ్యాటింగ్‌లో 10వ స్థానంలో నిలిచాడు. ఇక భారత సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. టెస్టుల్లో 30వ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అతను ఆ సెంచరీతో ర్యాంకింగ్స్‌లో 13వ స్థానానికి చేరుకున్నాడు.

## గౌతమ్‌కు స్వర్ణం
## ప్రపంచ పారా తైక్వాండో టోర్నీ



బహ్రెయిన్ వేదికగా ఈనెల 24 నుంచి 27 వరకు జరిగిన తొలి ప్రపంచ పారా తైక్వాండో చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన ఎల్లావుల గౌతమ్‌యాదవ్ పసిడి పతకంతో మెరిశాడు. ప్రపంచవ్యాప్తంగా 48 దేశాల నుంచి 260 మంది పోటీపడగా, భారత్ నుంచి గౌతమ్‌యాదవ్ బరిలోకి దిగాడు. పురుషుల సీనియర్ పీ-51 విభాగంలో పోటీపడ్డ గౌతమ్..ప్రత్యర్థులపై అద్భుత విజయాలతో పసిడి పతకాన్ని ఒడిసిపట్టుకున్నాడు.



## టెస్టుల్లో జైస్వాల్ 40 సెంచరీలు చేస్తాడు
## అతడిని ఆపకుంటే ఆసీస్‌కు తిప్పలే : మ్యాక్స్‌వెల్

భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ టెస్టులలో సుమారు 40 శతకాలు చేస్తాడని ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ అభిప్రాయపడ్డాడు. 'ది గ్రేడ్ క్రికెటర్' అనే పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మ్యాక్సీ మాట్లాడుతూ.. 'టెస్టులలో జైస్వాల్ 40 కంటే ఎక్కువ సెంచరీలు చేస్తాడు. అంతేగాక అతడు తన పేరు మీద కొన్ని ప్రత్యేకమైన రికార్డులను సృష్టించుకుంటాడు. ఎలాంటి పరిస్థితులనైనా తనకు అనుకూలంగా మలుచుకునే సామర్థ్యం అతడికుంది. అతడి ఫుట్‌వర్క్ అద్భుతం. అదీగాక అతడి బ్యాటింగ్‌లో లోపాలు వెతకడానికి పెద్దగా తప్పులు కనిపించడం లేదు. స్పిన్‌ను, పేస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాడు. బంతిని బాగా డ్రైవ్ చేస్తున్నాడు. రాబోయే టెస్టులలో అతడిని ఆపకుంటే ఆస్ట్రేలియాకు మరిన్ని తిప్పలు తప్పవు' అంటూ వ్యాఖ్యానించాడు.

## రెండో రౌండ్‌కు సింధు, లక్ష్యసేన్



స్వదేశంలో జరుగుతున్న సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, లక్ష్యసేన్ రెండో రౌండ్‌కు ప్రవేశించారు. రెండేండ్ల తర్వాత ఈ టోర్నీ ఆడుతున్న సింధు.. బుధవారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్‌లో 21-17, 21-15తో భారత్‌కే చెందిన అన్మోల్ ఖర్బ్‌ను ఓడించింది. రెండో రౌండ్‌లో సింధు.. ఇరా శర్మతో తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 21-12, 21-12తో షోలేహ్ ఐదిల్ (మలేషియా)పై అలవోక విజయం సాధించాడు. లక్ష్యతో పాటు కిరణ్ జార్జి.. 21-12, 23-21తో అలప్ మిశ్రా (భారత్)ను ఓడించాడు. మహిళల సింగిల్స్‌లో మాళవిక, అనుపమ , ఇషారాణి, దేవిక, ఉన్నతి, తస్నిమ్ మిర్, శ్రీయాన్షి ముందంజ వేశారు.

## 28 బంతుల్లో సెంచరీ..
## ఉర్విల్ పటేల్ రికార్డు



ఇండోర్: గుజరాత్ వికెట్ కీపర్ ఉర్విల్ పటేల టీ20ల్లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అతి వేగంగా సెంచరీ కొట్టాడు. త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 28 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. ఏ-లిస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ కొట్టిన ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత క్రికెటర్లలో రెండవ వ్యక్తిగా నిలిచాడు. గతంలో రిషబ్ పంత్ దేశవాళీ టీ20 క్రికెట్‌లో ఫాస్ట్‌గా సెంచరీ చేశాడు. 2018లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను సెంచరీ సాధించాడు. ఇప్పటి వరకు టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ 27 బంతుల్లో నమోదు అయ్యింది. ఇస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్.. 27 బంతుల్లో సైప్రస్‌పై స్కోర్ చేశాడు. ఉర్విల్ పటేల్ తన ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. 35 బంతుల్లో 113 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. కేవలం 10.2 బంతుల్లోనే గుజరాత్ చేజింగ్‌ను పూర్తి చేసింది.రెండు రోజుల క్రితం జరిగిన ఐపీఎల్ వేలంలో ఉర్విల్ పటేల్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. గత ఏడాది కూడా ఉర్విల్ ఓ సెంచరీ చేశాడు.

## గుకేశ్‌కు తొలి గెలుపు
## ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్

సింగపూర్: ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో గుకేశ్‌కు తొలి విజయం దక్కింది. డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్ (చైనా)తో బుధవారం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో తెల్లపావులతో ఆడిన గుకేశ్.. 37వ ఎత్తులో ఆటను ముగించి ప్రత్యర్థిపై పైచేయి సాధించాడు. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో ఓడిన గుకేశ్.. రెండో గేమ్‌ను డ్రా చేసుకున్న విషయం తెలిసిందే. 13వ ఎత్తు తర్వాత ఆటలో ఆధిక్యం సాధించిన గుకేశ్.. ఆ తర్వాత అదే దూకుడును కొనసాగించి లిరెన్‌పై ఒత్తిడి పెంచాడు. ఈ విజయం తర్వాత ఇరువురు ఆటగాళ్లు తలా 1.5 పాయింట్లతో సమంగా నిలిచారు.

# శంకర్ రేంజ్‌లో ప్లానింగ్..
# గేమ్ చేంజర్ గ్లోబల్ వైబ్స్




సినిమాల రేంజ్ పెరగడం అంటే స్టార్ట్ కావడానికి ముందు బడ్జెట్, రిలీజ్ అయ్యాక బాక్సాఫీస్ దగ్గర నెంబర్లు భారీగా కనిపించడం కాదు. అమలాపురం టు అమెరికా సినిమా పేరు మారుమోగిపోవాలి. సినిమా వాళ్లు వెళ్లి లోకల్ ఆడియన్స్ ని పలకరించాలి. అప్పుడు సిసలైన రేంజ్ వచ్చినట్టు. ఆ విషయాన్ని ఎప్పుడో గమనించారు కెప్టెన్ శంకర్. అందుకే తన మూవీస్‌కి ఇంటర్నేషనల్ ఈవెంట్స్ ని ప్లాన్ చేస్తుంటారు శంకర్.. అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుకుంటున్న తొలి భారతీయ సినిమా అంటూ గేమ్ చేంజర్ మూవీని తెగ వైరల్ చేస్తున్నారు మెగా ఫ్యాన్స్. అయితే, ఈ ఆలోచన కచ్చితంగా శంకర్‌దే అంటున్నారు మూవీ లవర్స్. ఇప్పుడు గేమ్‌చేంజర్‌తోనే కాదు.. అప్పుడెప్పుడో ఎందిరన్‌తోనే ఆయన ఇంటర్నేషనల్ ఈవెంట్స్ కల్చర్‌ని తీసుకొచ్చేశారన్నది వైరల్ టాక్. ఎందిరన్ సినిమా ఇంటర్నేషనల్ ఈవెంట్‌ని అంత తేలిగ్గా మర్చిపోరు సూపర్‌స్టార్ రజనీకాంత్ ఫ్యాన్స్. రజనీకాంత్, ఐశ్వర్యరాయ్ కలిసి నటించిన ఆ సినిమాకు ఇప్పటికీ స్పెషల్ ఫ్యాన్స్ ఉంటారు. రోబో మూవీకి ఆ రేంజ్ క్రేజ్ రావడానికి మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఈవెంట్ ఎంతగానో హెల్ప్ అయిందని అంటారు క్రిటిక్స్. ఆ క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకునే రోబో2.0 ఈవెంట్‌ని దుబాయ్‌లో పెట్టారు శంకర్. లేటెస్ట్ గా సింగపూర్‌లో ఇండియన్2 ఈవెంట్ కూడా జనాలను అట్రాక్ట్ చేసింది. ఇప్పుడు ఈ ఈవెంట్లన్నిటినీ మరిపించేలా చరణ్ గేమ్‌చేంజర్ ప్రీ రిలీజ్‌ని ప్లాన్ చేస్తున్నారు.



## అప్పుడు వనపర్తి.. ఇప్పుడు రాజస్థాన్..
## మళ్లీ పెళ్లి చేసుకున్న సిద్ధార్థ్- అదితి..

టాలీవుడ్ హీరో, హీరోయిన్లు సిద్ధార్థ్, అదితి రావు హైదరీ గత కొన్నేళ్లుగా ప్రేమించుకున్నారు. ఇరు పెద్దల ఆశీర్వాదంతో ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో వీరు పెళ్లిపీటలెక్కారు. తెలంగాణలోని వనపర్తిలో ఉన్న 400 ఏళ్ల నాటి రంగనాయక స్వామీ దేవాలయంలో సిద్ధార్థ్, అదితీ రావుల వివాహం సింపుల్ గా జరిగింది. ఇప్పుడు మరోసారి పెళ్లిపీటలెక్కారీ లవ్లీ కపుల్. రాజస్థాన్‌లోని బిషన్‌గఢ్‌లోని అలీలా ప్యాలెస్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు సిద్ధార్థ్, అదితీ రావు. అనంతరం తమ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి. సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు సిద్ధార్థ్, అదితీ రావు దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. సిద్ధార్థ్, అదితి రావ్ హైదరీ కలిసి 'మహాసముద్రం' సినిమాలో నటించారు. అప్పటి నుంచి ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. ఇప్పుడు పెళ్లితో తమ బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారు.



## యాక్షన్ ఇమేజ్ కోసం కష్టపడుతున్న గ్లామర్ బ్యూటీ మాళవిక.!

ఇప్పటి వరకు గ్లామర్ ఇమేజ్‌తోనే కెరీర్ నెట్టుకొస్తున్న మాళవిక మోహనన్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ విషయంలో కొత్తగా ట్రై చేయాలని ఫిక్స్ అయ్యారు. కమర్షియల్ హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ను పక్కన పెట్టి కొత్త ప్రయోగాలు రెడీ అవుతున్నారు. తంగలాన్‌లో డిఫరెంట్‌గా కనిపించిన ఈ బ్యూటీ ఫ్యూచర్‌లోనే అదే ట్రెండ్ కంటిన్యూ చేయాలనుకుంటున్నారు. మాళవిక మోహనన్.. హీరోయిన్‌గా ఈ పేరు తెలిసిన వాళ్లు కొంత మందే అయినా.. గ్లామర్ క్వీన్‌గా పరిచయమున్న వాళ్ల నెంబర్ మాత్రం భారీగానే ఉంటుంది. కమర్షియల్ హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ను పక్కన పెట్టి కొత్త ప్రయోగాలు రెడీ అవుతున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020